ప్రేమ వ్యవహారంలో మనస్తాపం.. ఇంజినీరింగ్ విద్యార్థి బలవన్మరణం

దుండిగల్: ప్రేమ వ్యవహారం నేపథ్యంలో ఓ ఇంజినీరింగ్ విద్యార్థి మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన దుండిగల్ ఠాణా పరిధిలో జరిగింది. ఎస్సై రంజిత్‌రెడ్డి, స్థానికుల వివరాల ప్రకారం.. కరీంనగర్‌కు చెందిన శ్రీనివాస్ కుమారుడు **సాయిచరణ్**(20) మూడేళ్లుగా బహదూర్‌పల్లిలో హాస్టల్‌లో ఉంటూ ఇంజినీరింగ్ మూడోసంవత్సరం చదువుతున్నాడు. అతడి గదిలో ఉండే స్నేహితులు గురువారం రాత్రి సినిమా చూసేందుకు వెళ్లారు. అర్ధరాత్రి వసతిగృహానికి వచ్చినవారు ఎంతసేపు తలుపు కొట్టినా సాయిచరణ్ స్పందించకపోవడంతో పక్కగదిలో నిద్రించారు. శుక్రవారం ఉదయం గది తలుపు కొట్టినా తీయలేదు. దీంతో వాటిని బద్దలుకొట్టి చూడగా.. అప్పటికే సాయిచరణ్ ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

స్టీల్ బ్రిడ్జి నుంచి దూకి యువకుడి ఆత్మహత్య

రాంనగర్: ఆర్థిక ఇబ్బందులు, ప్రేమ వైఫల్యంతో మనస్తాపానికి గురైన యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన చిక్కడపల్లి ఠాణా పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై శివ ప్రసాద్ వివరాల ప్రకారం.. పార్సిగుట్టకు చెందిన **సింగారం మనోజ్‌కుమార్**(29) నల్లకుంట అపోలో డయాగ్నసిస్ సెంటర్‌లో పనిచేస్తున్నాడు. చిన్నతనంలోనే తల్లిదండ్రులు చనిపోవడంతో సోదరితో కలిసి పార్సిగుట్టలో నివాసం ఉంటున్నాడు. శుక్రవారం ఉదయం విద్యానగర్‌నుంచి బైక్‌పై స్టీల్ బ్రిడ్జిపైకి వచ్చిన అతడు ఆర్టీసీ క్రాస్‌రోడ్స్ వద్ద వాహనం నిలిపాడు. ఆర్థిక ఇబ్బందులు, ప్రేమ విఫలమైన కారణంగా ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు సెల్‌ఫోన్‌లో నోట్ టైప్‌చేసి బైక్‌పై ఉంచాడు. అనంతరం అస్టోరియా హోటల్ సమీపంలో బ్రిడ్జిపై నుంచి కిందికి దూకాడు.

బడి మెట్ల పైనుంచి పడి విద్యార్థిని మృతి

షాద్‌నగర్: షాద్‌నగర్‌లోని ఇండియన్ హైట్స్ స్కూల్‌లో మెట్ల పైనుంచి కిందపడి విద్యార్థిని మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. 4వ తరగతి చదువుతున్న వర్షిత(9) గురువారం పాఠశాల మెట్లు దిగుతూ ప్రమాదవశాత్తు కింద పడింది. అపస్మారక స్థితికి చేరిన బాలికను పాఠశాల యాజమాన్యం ప్రైవేటు ఆసుపత్రికి తరలించింది. అక్కడ బాలిక చికిత్స పొందుతూ శుక్రవారం కన్నుమూసింది. చిన్నారి మరణంతో విద్యార్థులు, కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు.

నకిలీ పత్రాలతో గల్ఫ్ వెళ్లే యత్నం.. ప్రయాణికుడి అరెస్టు

శంషాబాద్, న్యూస్‌టుడే: నకిలీ పత్రాలతో గల్ఫ్ వెళ్లడానికి యత్నించిన ఓ ప్రయాణికుడిని శుక్రవారం శంషాబాద్ విమానాశ్రయంలో అరెస్టు చేశారు. ఎయిర్‌పోర్ట్ అధికారుల వివరాల ప్రకారం.. గుజరాత్‌కు చెందిన అనిల్ ప్రైవేటు ఉద్యోగి. ఉపాధి కోసం మస్కట్ వెళ్లడానికి నిర్ణయించుకుని ఓ ఏజెంట్‌ను సంప్రదించగా.. విదేశాంగ మంత్రిత్వ శాఖ జారీ చేసే పత్రాలను నకిలీవి తయారు చేసిచ్చాడు. వాటితో మస్కట్ విమానం ఎక్కడానికి అతను శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్నాడు. అతని పత్రాలను అధికారులు తనిఖీలు చేయగా.. నకిలీగా తేలడంతో అరెస్టు చేసి ఆర్జీఐఏ పోలీసులకు అప్పగించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చికెన్ ధరలు				
	ఫాంరేటు	117–00	డ్రెస్డ్	223–00
	రిటైల్	144–00	స్కిన్‌లెస్	252–00

MARGADARSI CHIT FUND PVT. LTD.
Chit Groups are available at our **HASTINAPURAM BRANCH.**

CHIT GROUP	DURATION IN MONTHS	MONTHLY INSTALLMENT	CHIT VALUE
LT D	50	50,000	25,00,000
LT X	50	20,000	10,00,000
FT WA	40	2,50,000	1,00,00,000
FT N	40	12,500	5,00,000
FT B	40	5,000	2,00,000

Please Contact Branch Manager **Mr.B.DURGA RAO,** for further details. **Mobile Nos. 9912920002, 9154730405 Landline: 040-27234564.**

ఫారం నెం. ఎన్‌సిఎల్‌టి-3ఎ
వివరణాత్మక అర్జీ ప్రకటన
(రూల్ 35 ను చూడండి)
సిపి నెం.55/59/హెచ్‌డిబి/2026
అర్జీ ప్రకటన

1) మెసర్స్ హీరా మల్టీ కన్‌స్ట్రక్షన్ వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్, గతంలో "హీరా మేనేజ్‌మెంట్ కన్సల్టెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్"గా పిలువబడేది, నెం.3-5-784/2, కింగ్ కోఠి క్రాస్ రోడ్, హైదరాబాద్, టిజి- 500029. 2) శ్రీ హబీబ్ అబ్దుల్ రజ్జాక్ హాది అలీ అల్‌బగ్దాది, తండ్రి స్వర్గీయ మొహమ్మద్ అలీ, నివాసం: 3-5-784/2, కింగ్ కోఠి, హిమాయత్‌నగర్, హైదరాబాద్, తెలంగాణ- 500029. 3) శ్రీ హబీబ్ ఉమర్ హాది అలీ తండ్రి హబీబ్ అబ్దుల్ రజ్జాక్ హాది అలీ అల్‌బగ్దాది, నివాసం: 3-5-784/2, కింగ్ కోఠి, హిమాయత్‌నగర్, హైదరాబాద్, తెలంగాణ-500029. 4) శ్రీ యహియా ఖాన్, తండ్రి మొహమ్మద్ ఖాన్, నివాసం: 21-4-46/47, హుస్సేని ఆలం, కమాన్ ఎదురుగా, హైదరాబాద్, తెలంగాణ- 500064, 5) రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్, ఎంసిఎ, 2వ అంతస్తు, కార్పొరేట్ భవన్, జిఎస్ఐ పోస్ట్, తట్టియన్నారం, నాగోల్, బండ్లగూడ, హైదరాబాద్-500068 వారి మీద శ్రీ మొహమ్మద్ ముస్తఫా ఖాన్ 17-7-2026న సభ్యుల రిజిస్టరు సవరణ కొరకు నేషనల్ కంపెనీలా ట్రిబ్యునల్ రూల్స్ 2016 యొక్క రూల్ నెం.70 మరియు ఇతర వర్తించు రూల్స్‌తో చదువుకోవల్సిన కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 59 క్రింద ఒక అర్జీని దాఖలు చేశారు మరియు సదరు అర్జీ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ యొక్క కోర్టు హాలు-I సమక్షంలో 15-10-2026న విచారణకు నిర్ణయించబడినది.

సదరు అర్జీను బలపరచగోరే లేదా వ్యతిరేకించగోరే ఎవరేని వ్యక్తి తన ఉద్దేశ్య ప్రకటనను తన లేదా తన అడ్వొకేట్ సంతకంతో తన పేరు మరియు చిరునామాతో అర్జీదారుని అడ్వొకేట్‌కు పంపవలెను, అది సదరు అర్జీ విచారణకు నిర్ణయించిన తేదీకి రెండు రోజుల ముందుగా అర్జీదారుని అడ్వొకేట్‌కు చేరవలెను.

సదరు అర్జీని అతడు వ్యతిరేకించగోరిన పక్షంలో వ్యతిరేకించుటకు గల కారణాలు లేదా తన అఫిడవిట్ కాపీని సదరు ప్రకటనతో దాఖలు చేయవలెను.

సదరు అర్జీ యొక్క కాపీని పొందగోరే ఎవరేని వ్యక్తి అందుకు నిర్ణీత చార్జీలను చెల్లించిన మీదట దిగువ సంతకందారుచే అందజేయబడును.

సం/- **వి. వెంకట రామి రెడ్డి,** అడ్వొకేట్
అర్జీదారు తరఫు న్యాయవాది
ప్లాట్ నెం.302, 6-3-563/25/1 అండ్ 2, హిల్ పార్క్, ఎవెన్యూ, హిల్‌టాప్ కాలని, ఎర్రమంజిల్ (ఇర్రం మంజిల్), హైదరాబాద్- 500082,
మొబైల్ నెం.: **9542239039,** మెయిల్ ఐడి: **vvrr@vangaassociates.com**
తేది: 18-9-2026 ప్రదేశం: హైదరాబాద్

లక్కీ అనుకుంటే.. ఖాతా ఖాళీ!

బహుమతుల ముసుగులో సైబర్ మాయగాళ్ల గాలం

ఈనాడు, హైదరాబాద్

మీరు భలే అదృష్టవంతులు.. ఆన్‌లైన్‌లో సెల్‌ఫోన్లు కొనుగోలు చేసిన 100 మందిలో మీరే విజేతగా నిలిచారు. మేం పంపే లింక్‌ను క్లిక్ చేసి బ్యాంకు వివరాలు జతచేస్తే చాలు.. రెండ్రోజుల్లో బహుమతి మీ ఇంటి గుమ్మం వద్దకు చేరుతుందని సందేశం, ఫోన్‌కాల్ రాగానే స్పందించారా! మీ ఖాతాలో సొమ్మంతా మాయమైనట్టే. బాస్ పేరిట మెయిల్, డీపీతో ఫోన్‌లో గిఫ్ట్‌కార్డులు కొని పంపాలని సూచించగానే.. ఏమీ ఆలోచించకుండా పంపేశారా! అయితే మీరు సైబర్ మాయగాళ్ల వలలో చిక్కినట్టే. బహుమతుల ముసుగులో సామాన్యులను బురిడీ కొట్టిస్తున్నారు. తెలివిగా డెబిట్, క్రెడిట్ కార్డులు, బ్యాంకు ఖాతాల వివరాలు తెలుసుకొని డబ్బంతా కాజేస్తున్నారు. గతంలో ఇదే తరహాలో ఎంతోమందిని మోసగించిన ముఠాలు మరోసారి ఇదే అంశంతో సొమ్ము చేసుకుంటున్నారని సైబర్‌క్రైమ్ ఏసీపీ శివమారుతి హెచ్చరించారు. అపరిచితులు పంపే లింక్‌లు, ఫోన్‌కాల్స్‌కు స్పందించవద్దని సూచించారు. అనుమానం వచ్చినా, మోసపోయినట్టు గ్రహించినా 1930కు ఫిర్యాదు చేయాలని కోరారు.

ఇప్పుడేం జరుగుతోందంటే

సికింద్రాబాద్‌కు చెందిన గృహిణి ఈ-కామర్స్ వెబ్‌సైట్‌లో రూ.30వేల విలువైన ఎలక్ట్రానిక్ వస్తువు కొనుగోలు చేశారు. రెండ్రోజుల తరువాత ఆమెకు ఫోన్‌కాల్ వచ్చింది. తాము ఎలక్ట్రానిక్ వస్తువులు తయారు చేసే కంపెనీ ప్రతినిధినంటూ పరిచయం చేసుకున్నాడు. ఆధార్, బ్యాంకు ఖాతా,



చిరునామా వివరాలు పూర్తిగా చెప్పటంతో నమ్మేసింది. ముఖ్యమైన కొనుగోలుదారులకు బహుమతులు ఇస్తున్నామని, లక్కీడ్రాలో రూ.2.50లక్షల ఖరీదైన టీవీ గెలుచుకున్నారంటూ ఆశచూపాడు. రిజిస్ట్రేషన్ ఫీజులంటూ రూ.20వేలు కాజేసి ముఖం చాటేశాడు. బహుమతుల పేరిట మోసాల్లో ఇదోరకం. ఆన్‌లైన్‌లో వస్తువులు కొనుగోలు చేసిన వారి నుంచి కొందర్ని లక్కీడ్రా ద్వారా ఎంపిక చేశామంటూ బోల్తా కొట్టిస్తారు. ఫీజులు, పన్నులు, డెలివరీ ఛార్జీలంటూ అందినంత కాజేస్తారు. కొన్నిసార్లు ఏపీకే ఫైల్ పంపి కొనుగోలుదారుల ఫోన్ హ్యాక్ చేస్తారు. యూపీఐ ఖాతాలను స్వాధీనం చేసుకొని డబ్బంతా కాజేస్తారు. తాజాగా ప్రముఖ ఐటీ కంపెనీ ఉద్యోగి బాస్ పంపిన మెయిల్ నిజమని నమ్మి రూ.40వేల విలువైన గిఫ్ట్‌కార్డులు కొనుగోలు చేసి పంపాడు. బ్యాంకు ఖాతాదారులను లక్ష్యంగా చేసుకొని రిడీమ్ పాయింట్స్, గిఫ్ట్‌కార్డులు గెలుచుకున్నారంటూ కస్టమర్ కేర్ నుంచి ఫోన్ చేస్తున్నట్టు నమ్మిస్తారు. సామాజిక మాధ్యమాల్లో పజిల్స్, టాస్క్‌లను పూర్తిచేసిన వారికి ఎలక్ట్రానిక్ వస్తువులు, విదేశీ యాత్రలు చేసే అవకాశం దక్కించుకోవచ్చని ఊరిస్తారు. వలలో చిక్కిన వారికి లింక్‌లు పంపి బ్యాంకు ఖాతాలను హ్యాక్ చేస్తున్నట్లు పోలీసులకు ఫిర్యాదులు వస్తున్నాయి. మోసాల బారిన పడకుండా ఉండేందుకు పోలీసులు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తున్నారు.

లైంగిక దాడి కేసులో బాధిత బాలికకు బెదిరింపులు

ముగ్గురిపై కేసు నమోదు

పంజాగుట్ట, న్యూస్‌టుడే: కోర్టులో సాక్ష్యం ఇవ్వొద్దంటూ లైంగిక దాడి కేసులో బాధిత బాలిక, తల్లిదండ్రులను బెదిరించిన ఘటన పంజాగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బాధిత కుటుంబం ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసుల వివరాల ప్రకారం.. ఖమ్మం జిల్లా తల్లంపాడు ప్రాంతానికి చెందిన ఓ బాలికపై లైంగిక దాడి జరిగిన కేసులో ఖమ్మం టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో నిందితుడు మహ్మద్ గౌస్ (49)పై పోక్సో చట్టం కింద కేసు నమోదైంది. ప్రస్తుతం ఫాస్ట్‌ట్రాక్ కోర్టులో విచారణ కొనసాగుతోంది. ఇప్పటికే బాలిక తల్లిదండ్రులు కోర్టులో తమ వాంగ్మూలం ఇచ్చారు. బాలిక ఆరోగ్య పరిస్థితి కారణంగా చికిత్స పొందుతోంది. ఈ నెల 16న కోర్టులో బాలిక సాక్ష్యం ఇవ్వాల్సి ఉండగా ఆరోగ్య పరిస్థితి కారణంగా హాజరు కాలేకపోయింది. ఈ క్రమంలో అదే రోజు మధ్యాహ్నం ఓ వ్యక్తి ఫోన్ చేసి తాము ఎఫ్ బ్లాక్‌లోనే ఉన్నామని.. ఆసుపత్రి నుంచి డిశ్ఛార్జి అయ్యారా అని ఆరా తీసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అనంతరం సాయంత్రం నిమ్స్ ఆసుపత్రిలోని ఎఫ్ బ్లాక్ 633 గదికి ముగ్గురు మహిళలు వచ్చారని తెలిపారు. వారిని నిందితుడి కుమార్తెలు మహ్మద్ అస్మా, మహ్మద్ అఫ్రిన్, మరో కోడలిగా గుర్తించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. తొలుత తమ వల్ల తప్పు జరిగిందంటూ బాధితురాలి తల్లిదండ్రులతో మాట్లాడేందుకు ప్రయత్నించి.. అనంతరం నిందితుడికి వ్యతిరేకంగా కోర్టులో సాక్ష్యం ఇవ్వొద్దంటూ బెదిరించినట్లు ఆరోపించారు. దీంతో భయాందోళనకు గురైన బాధిత తండ్రి తొలుత ఖమ్మం టూటౌన్ పోలీసులకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారు. అనంతరం పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.

విదేశీ విద్యార్థి ఆందోళన.. జేఎన్‌టీయూలో ఘర్షణ

కూకట్‌పల్లి: వీసీని కలిసేందుకు విదేశీ విద్యార్థి దంపతులు యత్నించగా సెక్యూరిటీ నిరాకరించడంతో వారి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగి జేఎన్‌టీయూలో ఘర్షణ చోటుచేసుకుంది. ఇరాన్‌కు చెందిన మెహిది మర్దాని 2023లో ఎంబీఏలో చేరాడు. వర్సిటీలోని వసతిగృహంలో సతీమణితో ఉంటూ చదువుకుంటున్నాడు. ప్రాజెక్టు పూర్తయినా ఇంకా 9 సబ్జెక్టులు మిగిలిపోవడం.. ఎన్నిసార్లు పరీక్షలు రాసినా మార్కులు తక్కువ రావడంపై తమకు అనుమానంగా ఉందని జవాబు పత్రాలను పరిశీలించాలని పలుమార్లు అధికారులను కోరారు. స్పందన లేకపోవడంతో గురువారం మర్దాని దంపతులు వీసీని కలిసేందుకు అవకాశం కల్పించాలని కోరారు. అక్కడి ఉద్యోగులు శుక్రవారం రావాలని చెప్పగా వారు ఉదయం వర్సిటీ పరిపాలన భవనం వద్దకు వచ్చారు. అనుమతి లేదంటూ సెక్యూరిటీ సిబ్బంది గేట్లు మూసివేయడంతో విద్యార్థి సతీమణి ఆవేశంతో ఊగిపోయారు. అడ్డుకున్నారన్న కోపంలో సూపర్‌వైజర్‌ను తన్నడం ఆందోళనకు దారి తీసింది. తనను చేతితో నెట్టి.. గేటు మూయడం వల్లనే అలా వ్యవహరించాల్సి వచ్చిందని ఆమె రోదిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. చివరికి విదేశీ వ్యవహారాల విభాగం డైరెక్టర్ డాక్టర్ వసుమతి అక్కడికి చేరుకొని విద్యార్థికి ఆయన సతీమణికి సర్దిచెప్పి తన ఛాంబర్‌కు తీసుకెళ్లారు. రీవాల్యుయేషన్ కోసం దరఖాస్తు చేయించామని, జవాబు పత్రాలు పరిశీలించేందుకు ఏర్పాట్లు చేస్తామని రిజిస్ట్రార్ డాక్టర్ జయలక్ష్మి వివరణ ఇచ్చారు.

ఇరాన్ విద్యార్థి దంపతులకు సర్ది చెబుతున్న వసుమతి

మహిళల ఆరోగ్య సంరక్షణపై పరిశోధన

హెచ్‌సీయూ బృందానికి పేటెంట్

ఈనాడు, హైదరాబాద్: మహిళల ఆరోగ్య సంరక్షణపై పరిశోధనలు నిర్వహిస్తున్న హెచ్‌సీయూ పరిశోధక బృందం సభ్యులు ప్రొ.ఆనంద్ కె.కొండపి, డా.ప్రశాంత్‌కుమార్, డా.ఎరువ సామ్రాజ్యలక్ష్మిలకు పేటెంట్ లభించింది. లైంగిక వ్యాధులతో ఇబ్బందులు పడే అతివలకు వాటినుంచి బయటపడేందుకు మందు కనిపెట్టారు. హెచ్ఐవీ నియంత్రణకు వినియోగిస్తున్న మందులకు అదనంగా పసుపు మొక్కల వేర్లనుంచి తీసిన ఔషధాన్ని కలిపారు. దీన్ని జంతువులపై ప్రయోగించగా సత్ఫలితాలొచ్చాయి. వీటిని నివేదిక రూపంలో పేటెంట్ ఇండియా కార్యాలయానికి పంపించగా అధికారులు పరిశీలించి ఈ నెల 16న పేటెంట్‌ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారని హెచ్‌సీయూ అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఆస్తి తగాదాతో హత్యాయత్నం

● కత్తితో వెంబడించి.. మెడపై నరికి

వనస్థలిపురం, న్యూస్‌టుడే: ఆస్తి వివాదంతో యజమానిపై కక్ష పెంచుకుని హత్య చేసేందుకు సిద్ధమయ్యాడు.. శుక్రవారం ఉదయం వెంబడించి నడిరోడ్డుపై కత్తితో దాడి చేశాడు. సంచలనం సృష్టించిన ఈ ఘటన వనస్థలిపురం ఠాణా పరిధిలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం... మీర్‌పేటలోని శ్రీసాయిదుర్గా కాలనీలో దంగేటి భుజంగరావు(72) నివాసముంటున్నారు. ఇతను వనస్థలిపురంలోని ఎన్జీవోస్‌కాలనీలో పాల వ్యాపారం చేస్తారు. శ్రీసాయిదుర్గానగర్ కాలనీలో 2017లో రెండంతస్తుల ఇంటినినిర్మించారు. అందులో ఒక ఫ్లాట్‌ను విక్రయించాలనుకున్నారు. గౌలిగూడకు చెందిన శివేందర్ సింగ్‌కి ఎన్జీవోస్‌కాలనీలో స్టేషనరీ దుకాణం ఉంది. వీరిద్దరికీ పరిచయం ఉండటంతో ఓ ఫ్లాట్‌ను శివేందర్ సింగ్‌కు రూ.30 లక్షలకు విక్రయించారు. అందులో రూ.20 లక్షలు చెల్లించి ఇంట్లోకి వెళ్లారు. ఈ ఫ్లాట్ శివేందర్ సింగ్ భార్య అర్చనసింగ్ పేరిట ఉంది. వీరి మధ్య నగదు లావాదేవీల్లో వివాదం నెలకొనడంతో ఆమె 2019లో మీర్‌పేట ఠాణాలో ఫిర్యాదు చేయడంతో భుజంగరావుపై కేసు నమోదైంది. దీంతోపాటు 2023 నుంచి రంగారెడ్డి జిల్లా కోర్టులో ఈ ఇంటి వివాదం కేసు నడుస్తోంది. అప్పటినుంచి ఇద్దరు ఒకే ఇంట్లో ఉన్నా, ఆస్తివివాదంతో ఇద్దరిమధ్యా ఘర్షణ వాతావరణం ఉంది. ఈ క్రమంలో తీవ్ర మనస్తాపానికి గురైన శివేందర్ సింగ్.. భుజంగరావును చంపాలనుకున్నారు. పథకం ప్రకారం శుక్రవారం తెల్లవారు జామున పాల అమ్మడానికి వెళ్తున్న భుజంగరావును వెంబడించాడు. ఎన్జీవోస్‌కాలనీలోని ప్రధాన రహదారిపై స్కూటీని అడ్డగించి వెంట తెచ్చుకున్న కత్తితో ముఖం, ఛాతీ, మెడపై దాడి చేశాడు. చేయి అడ్డుపెట్టడంతో వేళ్లు తెగిపోయాయి. అనంతరం కత్తిని పడేసి అతను ఠాణాలో లొంగిపోయాడు. తీవ్రంగా గాయపడిన భుజంగరావును పోలీసులు కామినేని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆరోగ్యం నిలకడగా ఉంది.

దాడిలో గాయపడిన భుజంగరావు

నిషేధిత ఎండీఎంఏ విక్రయిస్తుండగా అరెస్ట్

మియాపూర్: నిషేధిత ఎండీఎంఏ విక్రయిస్తున్న యువకుడ్ని పోలీసులు అరెస్ట్ చేశారు. మిర్యాలగూడకు చెందిన సురేష్ గోపి గోవాలో ఉంటూ హోటల్ నిర్వహిస్తున్నాడు. డ్రగ్స్ విక్రేతలతో సంబంధాలున్న ఆయన హైదరాబాద్ వాసుల డిమాండ్ మేరకు ముంబయిలో అన్సారి నుంచి ఎండీఎంఏ కొనుగోలు చేశాడు. 9 గ్రాముల చొప్పున 14 క్యాప్సిల్స్ తీసుకుని నగరానికి చేరుకున్నాడు. విశ్వసనీయ సమాచారం మేరకు అతని కదలికలపై నిఘా పెట్టిన ఈగల్ ఫోర్స్, మియాపూర్ పోలీసులు మెట్రోస్టేషన్ వద్ద అతన్ని అదుపులోకి తీసుకుని క్యాప్సిల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు.

మెరుగైన విద్య, వసతుల కల్పనే లక్ష్యం

అంబర్‌పేట, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతుల కల్పనే లక్ష్యమని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. డిమాండ్ దృష్ట్యా అదనపు తరగతి గదుల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. శుక్రవారం నరేంద్రనగర్‌లో నూతనంగా నిర్మించిన సామాజిక భవనాన్ని, అంబర్‌పేట పోలీస్ బాయ్స్ స్కూల్‌లో తరగతి గదులను ప్రారంభించారు. అనంతరం అంబర్‌పేట సీపీఎల్ గవర్నమెంట్ స్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడ విద్యాబోధన, మౌలిక వసతులు, మధ్యాహ్న భోజనం నాణ్యత తదితర అంశాలను పరిశీలించారు. సాంకేతికతను జోడించి డిజిటల్ పద్ధతిలో జరుగుతున్న విద్యా బోధనతో మెరుగైన ఫలితాలు వస్తాయని కేంద్రమంత్రి తెలిపారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. కార్యక్రమంలో నాయకులు గౌతంరావు, శ్రీనివాస్‌రెడ్డి, ఆనంద్‌గౌడ్, నరేష్‌గౌడ్, నాగభూషణంచారి, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

పరిశీలిస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, గౌతంరావు

సనాతన హిందూ ధర్మాన్ని పరిరక్షించుకోవాలి

కాచిగూడ, న్యూస్‌టుడే: సనాతన హిందూ ధర్మాన్ని పరిరక్షించుకోవాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించే బాధ్యత మనపై ఉందని తెలిపారు. ఈ నెల 23 నుంచి 25 వరకు మల్లాపూర్ వీఎన్ఆర్ గార్డెన్స్‌లో జరగనున్న 'దేశ ధర్మ రక్షణ యాగం' బ్రోచర్‌ను భాజపా జాతీయ కౌన్సిల్ సభ్యురాలు గీతామూర్తి, హిందూ ధర్మ చక్రం వ్యవస్థాపకులు మద్దికుంట శ్రీకాంత్‌శర్మతో కలిసి శుక్రవారం ఆయన నివాసంలో ఆవిష్కరించారు.

బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న సంజయ్, గీతామూర్తి, శ్రీకాంత్‌శర్మ

మధ్యాహ్నం నుంచే సొంత దవాఖానా

ఈనాడు, హైదరాబాద్

ఒంటిగంట దాటితే నగర వైద్యులందరిదీ ఇదే తీరు

ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేసే వైద్యుల్లో కొందరు మధ్యాహ్నం తర్వాత కనిపించడం లేదు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, బస్తీ దవాఖానాల నుంచి పెద్దాసుపత్రుల వరకు ఇదేతంతు. ముఖ్యంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, బస్తీ దవాఖానాల్లో ఉదయం 9 నుంచి సాయంత్రం 4 వరకు తప్పనిసరిగా ఉండాలి. గ్రేటర్‌లో 200 వరకు బస్తీ దవాఖానాలున్నాయి. చాలా కేంద్రాల్లో ఉదయం 11 తర్వాతే వైద్యులు వస్తున్నారు. మధ్యాహ్నం ఒంటిగంట దాటితే కనిపించడం లేదు. ఎక్కువ మంది ప్రైవేటు ప్రాక్టీసు వైపు అడుగులు వేస్తున్నారు. నిబంధనల ప్రకారం ప్రభుత్వ ఆసుపత్రుల్లో విధులు ముగిశాకే సొంత క్లినిక్‌లు, ప్రైవేటు ప్రాక్టీసు చూసుకోవాలి. అయితే పాలనాపరమైన విభాగాల బాధ్యతలు చూసే సీనియర్ వైద్యులు సైతం ప్రైవేటు క్లినిక్‌ల్లో గడుపుతున్నారు. మధ్యాహ్నం తర్వాత సీనియర్ వైద్యులు అందుబాటులో లేక ఆ బాధ్యతలు పీజీలు, రెసిడెంట్ వైద్యులపై పడుతోంది. అత్యవసర విభాగాల వద్ద రోగులు, పీజీలు ఇతర జూనియర్ వైద్యుల మధ్య తరచూ గొడవలు జరగడానికి ఇదో కారణం. బస్తీ దవాఖానాల్లోనూ నర్సులే దిక్కవుతున్నారు.

జిల్లాల్లో సేవలు.. ఇక్కడ ప్రాక్టీసు

కొందరు వైద్యులు జిల్లాల్లో సేవలు అందిస్తున్నప్పటికీ నగరంలో ఉంటూ క్లినిక్‌లు నడుపుతున్నారు. జిల్లాల్లో సూపర్‌స్పెషాలిటీ సేవలు అందించాలనే ఉద్దేశంతో గతంలో ప్రభుత్వం గాంధీ, ఉస్మానియా, సరోజనీదేవిలాంటి ఆసుపత్రుల్లో పనిచేస్తున్న సీనియర్ వైద్యులను సమీప జిల్లా ఆసుపత్రులకు బదిలీ చేసింది. క్షేత్రస్థాయిలో మాత్రం జరుగుతున్నది వేరే. వీరిలో చాలామంది నగరం నుంచే రాకపోకలు సాగిస్తూ ఇక్కడ ప్రైవేటు ప్రాక్టీసు చేస్తూ అక్కడ అరకొర సేవలు అందిస్తున్నారనే ఆరోపణలున్నాయి. గతంలో హైదరాబాద్‌తో పాటు చుట్టుపక్కల పోస్టింగ్ ఇచ్చిన 94 మంది వైద్యులు ప్రైవేటు ప్రాక్టీసు, ఇతర కారణాలతో విధుల్లో చేరకపోవడం, చేరినా విధులకు హాజరు కాకపోవడంతో వారిని ప్రభుత్వం తొలగించింది.

నాణేనికి మరోవైపు అన్నట్లు గాంధీ, ఉస్మానియా ఇతర ఆసుపత్రుల్లో మరికొంతమంది వైద్యులు సాయంత్రం వరకు విధుల్లో ఉంటూ రోగులకు మెరుగైన సేవలందిస్తూ ప్రశంసలు పొందుతున్నారు. అలాంటి వారిని మిగతా వారు స్ఫూర్తిగా తీసుకోవాల్సిన అవసరం ఉంది.

సాంకేతికతతో అడ్డుకట్ట

ప్రభుత్వ ఆసుపత్రుల్లో పకడ్బందీ సాంకేతిక విధానాలతో ఇలాంటి ఉల్లంఘనలకు అడ్డుకట్ట వేయవచ్చు. బయోమెట్రిక్ వేలిముద్రలు, ఫేషియల్(ముఖ) హాజరు విధానాలు పక్కాగా అమలు చేస్తే ఇలాంటి వాటికి అడ్డుకట్ట పడతాయి. గాంధీ, ఉస్మానియాల్లో బయోమెట్రిక్ విధానం అమల్లో ఉన్నా పకడ్బందీగా అమలు కావడం లేదనే ఆరోపణలున్నాయి. మరోవైపు పీహెచ్‌సీలు, బస్తీ దవాఖానాల్లో ఇంకా రిజిస్టర్లలో సంతకాలుపెట్టే పరిస్థితే ఉంది. విధులకు గైర్హాజరైనా సంతకాలు మాత్రం కనిపిస్తుంటాయి.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, సికింద్రాబాద్, ఇ.నెం.5-9-76, 2వ అంతస్తు, ప్రభాత్ టవర్స్, అమరావతి LHO ఎదురుగా, చాపెల్ రోడ్డు, గన్‌ఫౌండ్రీ, హైదరాబాద్ – 500001. E-mail ID: team4samb.sec@sbi.co.in

అధీకృత అధికారి వివరములు : శ్రీ రవి శంకర్ ప్రసాద్ (అసిస్టెంట్ జనరల్ మేనేజర్), మొబైల్ నెం.9867969417
ఆస్తి తనిఖీ కొరకు : శ్రీ సూరం సుబ్రహ్మణ్యం, మొబైల్ నెం.9866027578

[See to rule 8 (6) r/w 9(1) and Rule 6(2)]

స్థిర / చరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క 8(6) r/w 9(1) and rule 6(2) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిర / చరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ (స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా) వారికి **ఋణగ్రహీత: 1. మెస్సర్స్ విజయ్ టెక్స్‌టైల్స్ లిమిటెడ్, ప్రాతినిధ్యం వహిస్తున్న ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ : శ్రీ విజయ్ కుమార్ గుప్తా, ఫ్యాక్టరీ చిరునామా:** సర్వే నెం.139 నుండి 141 & 143, రాజాపూర్ గ్రామం, బాలానగర్ మండలం, మహబూబ్ నగర్ జిల్లా, తెలంగాణ, ఇండియా – 509202. **2. మెస్సర్స్ విజయ్ టెక్స్‌టైల్స్ లిమిటెడ్, ప్రాతినిధ్యం వహిస్తున్న ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ : శ్రీ విజయ్ కుమార్ గుప్తా, రిజిష్టర్డు ఆఫీస్ & అడ్మిన్ ఆఫీస్ :** సూర్య టవర్స్, గ్రౌండ్ ఫ్లోర్, 104, సర్దార్ పటేల్ రోడ్డు, హైదరాబాద్ – 500003. **3. శ్రీ విజయ్ కుమార్ గుప్తా (HUF),** తండ్రి : లేటు భగత్‌రామ్ గుప్తా, సూర్య టవర్స్, గ్రౌండ్ ఫ్లోర్, 104, సర్దార్ పటేల్ రోడ్డు, హైదరాబాద్ – 500003. **4. శ్రీ విజయ్ కుమార్ గుప్తా,** తండ్రి : లేటు భగత్‌రామ్ గుప్తా, సూర్య టవర్స్, గ్రౌండ్ ఫ్లోర్, 104, సర్దార్ పటేల్ రోడ్డు, హైదరాబాద్ – 500003. **5. శ్రీమతి శశికళ గుప్తా,** భర్త : విజయ్ కుమార్ గుప్తా, సూర్య టవర్స్, గ్రౌండ్ ఫ్లోర్, 104, సర్దార్ పటేల్ రోడ్డు, హైదరాబాద్ – 500003. **6. శ్రీ సుశీల్ కుమార్ గుప్తా,** తండ్రి : విజయ్ కుమార్ గుప్తా, సూర్య టవర్స్, గ్రౌండ్ ఫ్లోర్, 104, సర్దార్ పటేల్ రోడ్డు, హైదరాబాద్ – 500003. **7. శ్రీ విజయ్ కుమార్ గుప్తా (HUF),** తండ్రి : లేటు భగత్‌రామ్ గుప్తా, ప్లాట్ నెం.1232, రోడ్డు నెం.60, జూబ్లీ హిల్స్, హైదరాబాద్ – 500 033. **8. శ్రీ విజయ్ కుమార్ గుప్తా,** తండ్రి : లేటు భగత్‌రామ్ గుప్తా, ప్లాట్ నెం.1232, రోడ్డు నెం.60, జూబ్లీ హిల్స్, హైదరాబాద్ – 500 033. **9. శ్రీమతి శశికళ గుప్తా,** భర్త : విజయ్ కుమార్ గుప్తా, ప్లాట్ నెం.1232, రోడ్డు నెం.60, జూబ్లీ హిల్స్, హైదరాబాద్ – 500 033. **10. శ్రీ సుశీల్ కుమార్ గుప్తా,** తండ్రి : విజయ్ కుమార్ గుప్తా, ప్లాట్ నెం.1232, రోడ్డు నెం.60, జూబ్లీ హిల్స్, హైదరాబాద్ – 500 033. వారి నుండి రావలసిన **తేది.31-08-2026** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము **రూ.161,63,18,139.81 పై** (అక్షరాల నూట అరవై ఒక్క కోట్ల అరవై మూడు లక్షల పద్దెనిమిది వేల నూట ముప్పై తొమ్మిది రూపాయల ఎనభై ఒక్క పైసలు మాత్రమే) మరియు **యాక్సిస్ బ్యాంక్, కార్పొరేట్ బ్యాంకింగ్ బ్రాంచ్, బేగంపేట, హైదరాబాద్ నకు రూ.28,16,54,314.55 పై** (అక్షరాల ఇరవై ఎనిమిది కోట్ల పదహారు లక్షల యాభై నాలుగు వేల మూడు వందల పద్నాలుగు రూపాయల యాభై ఐదు పైసలు మాత్రమే) + **తేది.01.09.2026** నుండి డిక్రీ చేయబడిన రేటు ప్రకారం తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి (ఋణగ్రహీత / హామీదారులు, కంపెనీ చెల్లించిన ఏదైనా మొత్తం మరియు డిమాండ్ నోటీసు జారీ చేసిన తర్వాత ఆస్తుల వేలం విక్రయం ద్వారా వచ్చిన రికవరీని మినహాయించి) వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి వారిచే **భౌతిక స్వాధీనత** పరుచుకోబడిన బ్యాంక్ తనఖా/ఛార్జ్‌లో ఉన్న దిగువ వివరించిన స్థిర / చరాస్తులు **"ఎక్కడ ఎలా ఉన్నది అలానే" ఏది ఎలా వుంటే అలానే" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది" పద్ధతిపై" తేది: 07-10-2026న** విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇందుమూలముగా సూచించటమైనది.

గమనిక : **కన్సార్టియంలో సభ్యుడైన యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, సర్ఫేసి చట్టం క్రింద కన్సార్టియం లీడర్‌గా వ్యవహరించడానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్డ్ అస్సెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, సికింద్రాబాద్ వారికి తమ సమ్మతిని తెలిపినది.**

దిగువ పేర్కొనబడిన ఆస్తులు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకి ఉమ్మడిగా తాకట్టు పెట్టబడ్డాయి & సదరు ఆస్తిపై యాక్సిస్ బ్యాంక్ రెండవ పారి- పస్సు ఛార్జీని కలిగి ఉంది.

ఇ-వేలం తేదీ : 07-10-2026, సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు
వేలం పూర్తయ్యే వరకు ప్రతి బిడ్‌కు 10 ని॥ల అపరిమిత పొడిగింపు కలదు

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం : తేది:19-09-2026 నుండి 06-10-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

షెడ్యూలు ఆస్తుల వివరములు:

ఆస్తి-1- ID: SBIN00006191005: మహబూబ్ నగర్ జిల్లా, బాలానగర్ మండలం, రాజాపూర్ గ్రామం రెవెన్యూ పరిధిలో, సర్వే నెం. 143, 139/ఎ, 140/ఎ & 141/ఎ లోని ఎ.3.04 గుంటలు, ఎ.8.24 గుంటలు, ఎ.7.27 గుంటలు మరియు ఎ.5.26 గుంటలు వెరసి మొత్తం ఎ.23.81 గుంటలు విస్తీర్ణం గల భూమి మరియు భవనం (ఇండస్ట్రియల్ షెడ్స్) యావత్తు ఆస్తి జడ్చర్ల ఎస్ఆర్ఓ వద్ద రిజిష్టరు కాబడిన రిజిష్టర్డు డాక్యుమెంట్ నెం.3432/2007, తేది.08.05.2007, డాక్యుమెంట్ నెం.4180/2007, తేది.29.05.2007 మరియు డాక్యుమెంట్ నెం.4181/2007, తేది.29.05.2007 ప్రకారం మెస్సర్స్ విజయ్ టెక్స్‌టైల్స్ పేరున కలదు. **డాక్యుమెంట్ నెం.3432/2007, తేది.08.05.2007 ప్రకారం గల ఎ.7.27 గుంటలు లేదా 37147 చ॥గ॥లు విస్తీర్ణమునకు హద్దులు : తూర్పు:** సర్వే నెం.141, **పడమర :** ఇతరుల భూమి & సర్వే నెం.97, **దక్షిణం :** సర్వే నెం.140/141 లోని 10 అ॥ల వెడల్పు దారి, **ఉత్తరం:** సర్వే నెం.139. **డాక్యుమెంట్ నెం.4180/2007, తేది.29.05.2007 ప్రకారం గల ఎ.5.26 గుంటలు లేదా 27346 చ॥గ॥లు విస్తీర్ణమునకు హద్దులు : తూర్పు:** ఎన్‌హెచ్–7 హైదరాబాద్ నుండి కర్నూలు, **పడమర :** సర్వే నెం.140, **దక్షిణం :** సర్వే నెం.141 లోని 10 అ॥ల వెడల్పు దారి, **ఉత్తరం :** సర్వే నెం.143. **డాక్యుమెంట్ నెం.4181/2007, తేది.29.05.2007 ప్రకారం గల ఎ.11.28 గుంటలు లేదా 56628 చ॥గ॥లు విస్తీర్ణమునకు హద్దులు : తూర్పు :** ఎన్‌హెచ్–7 హైదరాబాద్ నుండి కర్నూలు, **పడమర :** ఇతరుల భూమి, **దక్షిణం :** సర్వే నెం.140 &141, **ఉత్తరం :** ఇతరుల భూమి.

రిజర్వు ధర : రూ.50,97,00,000/- ధరావత్తు : రూ.5,09,70,000/- బిడ్ పెంపుదల : రూ.1,00,000/-

ఆస్తి-2- ID: SBIN00006191003: మహబూబ్ నగర్ జిల్లా, బాలానగర్ మండలంలోని మెస్సర్స్ విజయ్ టెక్స్‌టైల్స్ యొక్క రాజాపూర్ ఫ్యాక్టరీ వద్ద గల ప్లాంట్ & మెషినరీ.

మెస్సర్స్ విజయ్ టెక్స్‌టైల్స్ లిమిటెడ్‌కు చెందిన, బ్యాంకు అధీనంలో ఉన్న జప్తు చేయబడిన చరాస్తుల జాబితా.

వ.నెం.	మెషినరీ మరియు తయారీ	సం॥	పరిమాణం
1	Jigger Machine Gayatri Industrial Engineers	2012	2
2	Jigger Machine Gayatri Industrial Engineers	2007	6
3	Jigger Machine Bhatt Bros	2007	6
4	Jigger Machine (jumbo Tank 10) Texfab Engineers (I)Pvt Ltd	2006	1
5	Loop Machine / Polymerising Machine Texfab Engineers (I) Pvt Ltd	2006	1
6	Printing Rotary - I Harish Engineers (i) Pvt Ltd	2007	1
7	Printing Rotary -II Stalmec Engineering Pvt Ltd / Lakshmi	2010	1
8	Printing Rotary - III Harish Engineers (i) h/t Ltd	2007	1
9	Stenter Machine I SM Energy Teknik & Electronics Ltd	2006	1
10	Stenter Machine - II SM Energy Teknik & Electronics Ltd	2007	1
11	Stenter Machine - II- I Harish	2015	1
12	Calendar Machine Prabhat Textile Corporation	2007	1
13	Zero Zero Machine / Felt / Decatising Machine Ronson	2007	1
14	Sewing machines- LS	2007	Set
15	Cloth Moving Trolleys Big (LS)	2007	24
16	Cloth Moving Trolleys Small (LS)	2007	30
17	Batching Trolleys (LS)	2007	50
18	Folding Machine II Topiwala & Company	2010	1
19	Screen Exposing Machine (130") Lakshmi / TalmecEngineering Pvt Ltd	2007	1
20	Screen Exposing Machine (60") Harish Textile Co	2007	1
21	Metallic Roll Coating Machine	2007	1
22	Metallic Roll- Drying Machine	2007	3
23	End Ring Machines	2007	2
24	Two Burner Gas Singeing Machine Gayatri Industrial Engineers	2007	1
25	Peach Finish Embroidery Machine Roller 120" Paras Enterprise	2020	1
26	Fabric Embroidery Machine 30 Head TFGN 930 TAJIMA Industries Ltd, Japan	2008	9
27	Fabric Embroidery Machine 30 Head TFGN 930 TAJIMA Industries Ltd, Japan	2012	21
28	Fabric Embroidery Machine 50 Head TFGN 650 TAJIMA Industries Ltd, Japan	2010	6
29	Sampling Machine 4 Head TAJIMA Industries Ltd, Japan	2010	1
30	Sampling Machine 1 Head TAJIMA Industries Ltd, Japan	2010	2
31	Steam Boiler (6 TPH) Clean Combustion	2007	1
32	Thermic Fluid Boiler Thermopack (300000 KCal/Hr) Heatex Engineering Co, Pvt Ltd	2006	1
33	Boiler Softener Plant Local Make	2007	1
34	Air Compressors (76 LPS) Atlas Capco	2007	2
35	Air-conditioning Units 10 TR (3 Nos) Daikin	2007	Set
36	ETP & R O Plant (Plant & Machinery) 450 KLD Aqua Design India Ltd	2007	Set
37	Misc Piping Flanges, Valves etc, LS	2007 to 2019	--
38	Electrical Equipment, Electrical Panels (PCC & MCC), Transformer, Electrical Cables, Plotters, Printers etc, LS	2007 to 2019	Set
39	Power Press / Power Shearing Machine Acme	--	1
40	Strapping Machine Siri Pack Pvt Ltd	--	2
41	Sewing Machines LS Juki	--	22
42	Weighing Machine Electronic (150 Kg) Tulman	--	1
43	DG Set (125 KVA) Kirloskar	2009	1
44	Infra Colour Dyeing Machine RB Electronics & Engineering Pvt Ltd	2019	1
45	Goods Carrier (MGV), Fuel: Diesel, 11-10 HD RHD H cab &Aluminum, Make: Eicher Motors; Vehicle Reg No- AP 28 TB 1193- 2009	2009	1

రిజర్వు ధర : రూ.9,23,00,000/- ధరావత్తు : రూ.92,30,000/- బిడ్ పెంపుదల : రూ.1,00,000/-

గమనిక : **ఆస్తి నెం.1 (భూమి మరియు భవనం) కొరకు వేసిన బిడ్‌లు, ఆస్తి నెం.2 (ప్లాంట్ & మెషినరీ) అమ్మకానికి లోబడి నిర్ధారించబడతాయి.**

అమ్మకానికి ప్రతిపాదించబడిన ఆస్తికి సంబంధించి ఏవైనా పెండింగ్‌లో ఉన్న లిటిగేషన్ వివరాలు : 1. గౌరవనీయ డెట్ రికవరీ ట్రిబ్యునల్ – 2, హైదరాబాద్ నందు **SA 10/2024** పెండింగ్‌లో ఉన్నది. **2.** గౌరవనీయ డెట్ రికవరీ ట్రిబ్యునల్ – 2, హైదరాబాద్ నందు **SA 358/2026** పెండింగ్‌లో ఉన్నది.

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క వెబ్ సైట్ : **www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices**లో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఐయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ **M/s. PSB Alliance & M/s. Baanknet** యొక్క ఇ-వేలం పోర్టల్ : **https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com** & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: **91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.com**ను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.
గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలనీ సూచించటమైనది.
ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 194-1A యొక్క ప్రొవిజన్స్ లేదా వర్తించే పన్ను చట్టాల నిబంధనల ప్రకారం అమ్మకం జరుగును.

తేది: 15-09-2026, ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SAM బ్రాంచ్, సికింద్రాబాద్

Bank Website	E-Auction Website	Property Location	Photographs & Videos